
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | శనివారం 31 మే 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# కాకినాడకి క్రికెట్ ఫీవర్

- 1, 3 తేదీల్లో ఐపీఎల్ ఫ్యాన్‌పార్క్
- జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో భారీ ఏర్పాట్లు
- ఆటతో పాటు వినోద కార్యక్రమాలు
- ఐపీఎల్ మ్యాచ్‌లను క్రికెట్ స్టేడియంలో నేరుగా వీక్షించలేని వారికి అవకాశం
- స్టేడియంలో కుటుంబ సభ్యులతో ఉన్న ఫీలింగ్ కలిగించేలా భారీ స్క్రీన్లు ఏర్పాటు
- ఏసీఏ కార్యదర్శి రాజ్యసభ సభ్యులుసానా సతీష్ బాబు

**(అంకుశం, ప్రతినిధి విజయవాడ, మే 31):**

దేశంలోనే అతిపెద్ద క్రీడా సంబరం ఐపీఎల్ ఫీవర్ కాకినాడకి తాకింది. యువతను ఉర్రూతలూగిస్తున్న ఈ సంబరానికి కాకినాడ పట్టణంలోని జిల్లా స్పోర్ట్స్ అథారిటీ మైదానం వేదిక కానుంది. ఆదివారం, మంగళవారం ఐపీఎల్ ఫ్యాన్‌పార్క్ ఏర్పాటు చేసినట్లు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు వెల్లడించారు. కాకినాడ జిల్లాలో చుట్టుపక్కల యువతకు క్రికెట్ క్రీడలో ప్రోత్సహించడమే లక్ష్యంగా అందుకోసం ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని సానా సతీష్ బాబు అన్నారు ఆంధ్రలో - మిగతా 2లో



## బియ్యం వద్దనుకున్న వారికి డబ్బులు ఇస్తాం

**జూన్‌లో అన్నదాత, తల్లికి వందనం పథకాలు**

**ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ**

**1వ తేదీ నుంచి 15 వరకు దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు**



**ముమ్మిడివరం**

అధికారం చేపట్టిన 11 నెలల్లోనే కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలకు సంక్షేమం అందిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దేశంలోనే ఏడాదికి రూ.34 వేల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అని, భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతామని చెప్పారు. అవినీతి లేని వ్యవస్థకు శ్రీకారం చుట్టామన్నారు. గత పాలకులు స్కీముల పేరుతో స్కాములు చేశారని, రాజకీయ ముసుగులో నేరాలు-ఘోరాలకు పాల్పడ్డారని అన్నారు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. తప్పు చేసే వారిని చండశాసనుడిలా వెంటాడుతానని అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరులో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులు రత్నమ్మ, మరియమ్మకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పింఛన్లు అందజేశారు. అనంతరం ప్రజావేదిక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మన దేశంలో పింఛన్లు ప్రతి నెలా - మిగతా 2లో



## జగన్ ప్రభుత్వంలో రేషన్ సరుకుల అక్రమాలపై విచారణ చేశాం

**అమరావతి**


చౌకధరల దుకాణాల ద్వారా రేషన్ సరుకుల పంపిణీ చేస్తున్నామని... ఇకపై నెలలో 15 రోజులపాటు రెండు పూటల అందజేస్తామని ఆంధ్రప్ర దేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎంవో కార్యాలయం ట్వీట్ చేసింది. జగన్ ప్రభుత్వంలో పేదలకు ప్రభుత్వం అందించే రేషన్ సరుకుల చౌక ధరల దుకాణాలను మూసేసి, ఇంటింటికీ అందిస్తాం అంటూ గొప్పలు చెప్పారు కానీ ఆచరించలేదని మండిపడ్డారు. రూ.1600 కోట్లతో వాహనాలు కొనుగోలు చేసి, ఇంటింటికీ ఇవ్వడం మానేసి నెలలో ఒకటి నుంచి రెండు రోజులు మాత్రమే జంక్షన్లలో వాహనం నిలిపి ఇచ్చారని పేర్కొన్నారు పవన్ కల్యాణ్. ఎంతోమంది పేదలకు ఆ సరుకులు అందక ఇబ్బందులుపడ్డారని పవన్ కల్యాణ్ తెలిపారు. - మిగతా 3లో

## మహానాడు.. ఏడాది పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం

**ఎన్నికల్లో ప్రకటించిన పథకాలను ఏ తేదీల్లో ఇస్తారో ఎందుకు చెప్పలేదు**

**వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మేం ఏం చేశామో ఇప్పటికీ గట్టిగా చెప్పగలం**

**శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ**



**(అంకుశం, విశాఖపట్నం, మే 31):**

కడపలో టీడీపీ అట్టహాసంగా నిర్వహించిన మహానాడు ఒక ఫార్స్‌లా ముగిసిందని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం క్యాంప్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చేసిన మోసంను, ఏడాది పాలన తరువాత మరోసారి ఈ మహానాడు ద్వారా మోసం చేసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. మహానాడు ద్వారా ఈ రాష్ట్ర ప్రజలకు అధికార పార్టీగా తెలుగుదేశం ఏ చెప్పిందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది అసమర్థ పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, సభ్యత మరిచి దారుణమైన భాషతో వ్యక్తిగత దూషణలు చేసేందుకే మహానాడును పరిమితం చేశారని ధ్వజమెత్తారు. కడపలో మహానాడు పేరుతో తెలుగుదేశం పార్టీ పెద్ద డ్రామా ప్రదర్శించింది. కొత్త టెక్నిక్‌లతో లేనివి ఉన్నట్లుగా చూపించారు. ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక, జిమ్మిక్కులతో ప్రజలను మభ్య పెట్టేందుకు మూడు రోజుల పాటు చాలా తాపత్రేయ పడ్డారు. ప్రతి రాజకీయ పార్టీకి ఆవిర్భావ దినం సందర్భంగా - మిగతా 2లో

## టెన్త్ పరీక్షల నిర్వహణలో తండ్రీ, కొడుకు ఫెయిల్



**వారి అనాలోచిత నిర్ణయాలతో విద్యార్థులకు తీవ్ర నష్టాలు**

**ట్విట్టర్‌లో వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి ధ్వజం**

**అమరావతి**

టెన్త్ పరీక్షల నిర్వహణలో తండ్రీ, కొడుకులు చంద్రబాబు, లోకేష్ పూర్తిగా ఫెయిల్ అయ్యారని వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్‌రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వారి అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. పదో తరగతి మూల్యాంకనంలో జరిగిన తప్పులను వైయస్ జగన్ ట్విట్టర్ వేదికగా తూర్పారబట్టారు. జగన్ ఏమన్నారంటే.. చంద్రబాబు గారూ.. మీరు, మీ కొడుకు విద్యాశాఖ మంత్రి లోకేష్ టెన్త్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా ఫెయిల్ అయ్యారు. మీ పాలనలో విద్యారంగం భ్రష్టుపట్టిపోయింది. - మిగతా 3లో

# బియ్యం వద్దనుకున్న వారికి డబ్బులు ఇస్తాం





-మొదటిపేజీ తరువాయి

64 లక్షల మందికి ఇస్తున్నాం. 1వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే పింఛన్లు అందించాం. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ.200 పింఛన్ని రూ.2 వేలు చేసింది మన ప్రభుత్వమే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ.3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్మైన వారికి రూ.15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాము. భగవంతుడు కనికరిస్తే భవిష్యత్‌లో పెన్షన్లు పెంచుతాం. భర్త చనిపోతే భార్య కు పెన్షన్ ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం. గత ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు వితంతు పింఛను ఇవ్వలేదు. నేడు 71,380 మందికి రూ. 4 వేలు అందించాము. భర్త చనిపోయిన వారు అనాథగా మిగిలిపోకూడదని ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అలాగే ఈ నెలలో 2 నెలల పింఛను కలిపి తీసుకునే లబ్ధిదారులు 1,22,975 మంది ఉండగా, 3 నెలల ఫింఛను కలిపి తీసుకునేవారు 9176 మంది ఉన్నారు. వీరికి రూ.111.41 కోట్లను విడుదల చేశాము. మనకంటే ధనిక రాష్ట్రాలున్నాయి. వారికి ఆదాయమూ ఎక్కువ వస్తోంది. కానీ వారికంటే మనమే ఎక్కువ పింఛను ఇస్తున్నాం. జూన్ 1



నుంచి రేషన్ దుకాణాల ద్వారా రేషన్ పంపిణీ చేయబోతున్నాము. దివ్యాంగులు, వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ సరుకులు పంపిణీ చేస్తాము. రేషన్ వద్దనుకునే వారికి డీబీటీ పద్ధతిలో నగదు ఇస్తాము. గతంలో డోర్ డెలివరీ పేరిట ఇచ్చినట్లే ఇచ్చి మళ్లీ వాళ్లే తీసుకుని కాకినాడ పోర్టుకు తీసుకొచ్చి మాఫియా రాజ్యాన్ని నడిపారు. ఈ ఏడాది జూన్‌లో డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15 వేలు చొప్పున జమ చేస్తాం. అన్నదాత కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20 వేలు ఇస్తాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. మత్సకారుల సేవలో భాగంగా రూ.20వేలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. రూ.5 కే అన్నా క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. త్వరలో నియోజకవర్గానికో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ రీయింబర్స్ మెంట్ కు ఉత్తర్వులు ఇచ్చాం. పవర్ లూమ్ లకు 500, హ్యాండ్ లూమ్‌కు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాము. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాము. గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించాము. ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం సాధించాము. దేవాలయాల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులను పాలకమండళ్ల సభ్యులుగా నియమించాము. వేద విద్య అభ్యసించే నిరుద్యోగులకు యువగళం కింద నెలకు రూ.3 వేలు ఇస్తున్నాము. దీపం పథకం కింద ఆడబిడ్డలకు 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. ఇకపై ప్రతి నాలుగు నెలలకు ఒకసారి ఆడబిడ్డల అకౌంట్‌కే నేరుగా గ్యాస్ డబ్బులు జమ చేస్తాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మంత్రివర్యులు అచ్చం నాయుడు శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ ఎస్పీ ఇతర ప్రజాప్రతితులు పాల్గొన్నారు

# సర్వే బాట పట్టిన పవన్

**విజయవాడ :** ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు ఏం చేసినా కొన్ని గణాంకాలు, పద్ధతులు పాటిస్తారు. ప్రతి విషయంలో ప్రజల నుంచి సంతృప్తిని కోరుకుంటారు. చివరికి మద్యంపైనా ఆయన సంతృప్తి పాళ్లను లెక్కించుకున్నారు. అంటే ఇది తప్పుకాదు, ప్రజల అభిప్రాయాలను అన్ని విషయాల్లోనూ తెలుసుకునే ప్రక్రియ. తద్వారా ప్రభుత్వ విధానాలను సమీక్షించి, అవసరమైతే మార్చుకునే ప్రయత్నం చేస్తారు. ఇదే విధంగా ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును కూడా చంద్రబాబు అంచనా వేస్తూనే ఉన్నారు.ప్రజల అభిప్రాయాల మేరకు మార్పులు చేసుకుంటూ పాలనపై సంతృప్తిని సాధిస్తున్నారు. ఈ పరంపరలోనే కూటమి పార్టనర్ అయిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా సర్వేలు చేపడుతున్నారు. తన పార్టీ తరఫున ఆయనతో పాటు ముగ్గురు మంత్రులు ఉన్నారు. వారికి అప్పగించిన శాఖలు సహా తానే చూస్తున్న మూడు నాలుగు శాఖలలో అధికారుల పనితీరును తెలుసుకుంటున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారు? తాము ఏమి చేస్తున్నారు? అన్న విషయాలను సర్వే రూపంలో తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు.తద్వారా ప్రజలకు?పాలనకు మధ్య తేడాలు ఉంటే వాటిని అరికట్టేందుకు, మరింత మంచి పాలనను అందించేందుకు అవకాశం ఉందని పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. ఈ క్రమంలో సొంత పార్టీ ఎమ్మెల్యేలపై కూడా పవన్ కళ్యాణ్ దృష్టి పెట్టారు. మంత్రులుగా ఉన్న ముగ్గురిని తీసేస్తే, జనసేనకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో నలుగురు నుంచి ఐదుగురి వ్యవహారం వివాదంగా మారిందని జనసేన కార్యాలయానికి ఫిర్యాదులు వచ్చినట్లు సమాచారం. వ్యక్తిగతంగానే కాకుండా కూటమి పరంగా కూడా ఈ అంశాలు సమస్యలుగా ఉన్నాయి.కూటమి పార్టీలతో కలిసిపనిచేయకపోవడం, స్థానిక నాయకులతో సంబంధాలు లేకపోవడం, నియోజకవర్గంలో ఆధిపత్య రాజకీయాలు వంటి అంశాలు జనసేన నేతల దృష్టికి వెళ్లాయి. వచ్చే ఎన్నికల్లోనూ కూటమితోనే కలసి పోటీ చేస్తున్నామన్న క్లారిటీ రావడంతో పవన్ కళ్యాణ్ నియోజకవర్గాల ఇన్ ఛార్జిల విషయంలోనూ



ఆచి తూచి వ్యవహరిస్తున్నారట. అనవసరంగా ఎక్కువ మందిని నియమించుకుని, వారు ఏదో వివాదంలో చిక్కుకుని పార్టీకి, తనకు చెడ్డపేరు తెస్తారన్న భయం మాత్రం పవన్ కల్యాణ్ లో కనిపిస్తుంది.అందుకే ముందుగా ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో నమ్మకమైన నేతలను, సుదీర్ఘకాలం నుంచి పార్టీతో నడుస్తున్న వారికి మాత్రమే ఇన్ ఛార్జి పదవులును కట్టబెడుతున్నారు. అంతే తప్ప 175 నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియమించి, అక్కడ టీడీపీ, జనసేన లేదా బీజేపీ, జనసేనలకు మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని భావిస్తున్నారు. అందుకే ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లోనూ ఇన్ ఛార్జులు లేరు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే తాను తీసుకోవాల్సిన స్థానాలపై కూడా అంచనా రావడానికి ఒక సర్వే చేయించాలని కూడా పవన్ కల్యాణ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. పేరున్న సంస్థ చేత సర్వేచేయించి జనసేనకు బలం ఉన్న యాభై నియోజకవర్గాల పేర్లను ఆయన తెప్పించుకోవాలని భావిస్తున్నారు. ఢిల్లీకి చెందిన సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు సమాచారం. సర్వేలో వచ్చిన స్థానాలను అడిగి తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆ సర్వే వచ్చిన తర్వాత ఆ స్థానాల్లో ఇన్ ఛార్జులు లేకపోతే అప్పుడు అక్కడ నమ్మకమైన వారిని నియమించడమా? లేదా తనకు దగ్గరగా ఉన్న నేతలను అక్కడ ఇన్ ఛార్జులుగా పెట్టడమా? అన్నది చేస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. యాభై నుంచి అరవై బలమైన అసెంబ్లీ స్థానాలతో పాటు ఐదు పార్లమెంటు స్థానాల పేర్లను కూడా తనకు సర్వే చేసి ఇవ్వాలని సదరు సంస్థకు పవన్ కల్యాణ్ బాధ్యత అప్పగించినట్లు తెలిసింది. అదే నిజమైతే వచ్చే ఎన్నికల్లో జనసేన ఐదు పార్లమెంటు, యాభై శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ నేపథ్యంలో ఆ 18 మంది ఎమ్మెల్యేల పనితీరుపై జనసేన సర్వే చేపట్టాలని నిర్ణయించినట్టు సమాచారం. తద్వారా విమర్శలు వస్తున్న ఎమ్మెల్యేలు, కలిసిపనిచేయని ఎమ్మెల్యేలు కూడా మార్పు దిశగా తమను తాము మార్చుకుంటారని అంచనా వేస్తున్నారు. మరి ఈ సర్వేలో ఏం జరుగుతుందో చూడాలి.

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్

**కడప :** కడపలో నిర్వహించిన మహానాడు చివరి రోజు టీడీపీ జాతీయ అధ్యక్షుడి హోదాలో చంద్రబాబు సుదీర్ఘ ప్రసంగం చేశారు. సాధారణంగా చంద్రబాబు మైకు పట్టుకుంటే వదిలే రకం కాదన్న భావన ఉంది. ఈ దఫా కూడా అదే జరిగింది. అయితే.. ఈ సారి మైకు పట్టుకుని గంటల తరబడి ఆయన ప్రసంగించినా.. మెరుపులు కురిపించారు. ప్రజల్లో అభివృద్ధి బీజాలు వేశారు. దీంతో కృతకంగా సాగుతుందని ముందు అనుకున్నా.. చంద్రబాబు ప్రసంగం ఆద్యంతం ఆకట్టుకునేలా సాగింది.మరీ ముఖ్యంగ ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనే నినాదాన్న అందుకుని చంద్రబాబు కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. తద్వారా ఆయన ఎవరిని హెచ్చరించారో.. ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులకు మోడీ చెక్ పెట్టారని.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ ద్వారా ఆర్థిక నేరస్తులను ఏరేస్తామని ఆయన శపథం చేశారు. ఇది మంచి పరిణామమే. అయితే.. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో ఇది సాధ్యమేనా? అనేది ప్రశ్న.పైకి ఎన్నయినా చెప్పుకోవచ్చు. కానీ, ఎన్నికల విషయానికి వస్తే.. ప్రతి ఐదేళ్లకు ఎన్నికల ఖర్చు పెరుగు తూనే ఉంది. ఎక్కడా ఎవరూ తక్కువగా ఖర్చు చేస్తున్న దాఖలు కనిపించడం లేదు. అసెంబ్లీ నియోజక వర్గంలో 30 కోట్లు ఖర్చు పెట్టడం మంచి నీళ్ల ప్రాయంగా మారిన నేటి ఎన్నికల రాజకీయాల్లో క్లీన్ పాలిటిక్స్ అనే మాట.. వినేందుకు బాగానే ఉన్నా.. చేసేందుకు మాత్రం అడ్డంకులు సొంత పార్టీలోనే వినిపిస్తున్నాయి. తమకు డబ్బులు ముట్టలేదని.. తూర్పుగోదావరి జిల్లాలో ఎన్నికల వేళ.. దాడులు చేసిన ఓటర్లు దీనికి ఉదాహరణ.ఒకవేళ.. తాను చెబుతున్న ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్‌ను ప్రత్యర్థుల వరకే పరిమితం చేయాలని అనుకుంటే.. అది సాధ్యం కావొచ్చు. కానీ.. సొంతపార్టీ పరిస్థితిని అంచనా వేసుకుంటే.. మాత్రం ఇది చేయలేక పోవచ్చు. అప్పుడు మళ్లీ చంద్రబాబుకు ఎదురు ప్రశ్నలు.. సవాళ్లు కూడా ఎదురవుతాయి. కాబట్టి.. ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అనేది పైకి చెబుతున్నంత ఈజీ కాదు.రాజకీయాల్లో నాయకులు ఉంటారు. వారికి ప్రత్యర్థులు

## కాకినాడకి క్రికెట్ ఫీవర్

-మొదటిపేజీ తరువాయి

క్రికెట్ అభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్రాలో ప్రతిభ ఉన్న క్రికెటర్లందరినీ గుర్తించి ప్రోత్సహించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సానా సతీష్ బాబు అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర మంత్రివర్గ నారా లోకేష్ సహకారంతో రాబోవు రోజుల్లో రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మౌలిక వసతులను పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు పోతున్నామని సానా సతీష్ బాబు తెలిపారు ఐపీఎల్ మ్యాచ్‌లను క్రికెట్ స్టేడియంలో నేరుగా వీక్షించలేని వారికి, స్టేడియంలో కుటుంబ సభ్యులతో ఉన్న ఫీలింగ్ కలిగించేలా ఫ్యాన్ పార్క్ పేరుతో భారీ స్క్రీను ఏర్పాటు చేశారు. 18 అడుగుల ఎత్తు, 32 అడుగుల వెడల్పుతో ఈ భారీ ఎల్ఎస్ఈడీ స్క్రీన్‌ను ఏర్పాటు చేశారు. ఆటతోపాటు వినోద కార్యక్రమాలను సైతం ఏర్పాటు చేస్తున్నారు. ఫేస్ పెయింటింగ్, బౌన్స్ ట్రాక్, ఫుడ్ కోర్టు, పిల్లలు ఆడుకునేందుకు గేమింగ్ జోన్ తోపాటు వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలను అందుబాటులో ఉంచారు. ఫ్యాన్ పార్క్ లోనికి ఉచిత ప్రవేశం ఉంటుంది. మ్యాచ్‌లు పూర్తి అయ్యే వరకు అక్కడ భారీ స్క్రీన్పై మ్యాచ్ లను వీక్షించే అవకాశం ఉంటుంది. ఆదివారం పంజాబ్ కింగ్స్%-% ముంబై ఇండియన్స్, మంగళవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, టీబీఏ మధ్య క్రికెట్ మ్యాచ్లను వీక్షించవచ్చు. అని రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు

అరుదైన అవకాశం

దేశంలో కేవలం కొన్ని నగరాల్లో మాత్రమే ఐపీఎల్ ఫ్యాన్‌పార్క్‌లను ఏర్పాటు చేస్తారు. అందులోనూ కాకినాడలో వచ్చిన అవకాశాన్ని క్రికెట్ ప్రేమికులు సద్వినియోగం చేసుకుని, కుటుంబంతో వచ్చి ఎం జాయ్ చేయాలని ఏసీఏ కార్యదర్శి సానా సతీష్ బాబు పిలుపునిచ్చారు. ఫ్యాన్ పార్కులోకి పూర్తిగా ప్రవేశం ఉచితంగా ఉంటుందన్నారు. కాకినాడ జిల్లాలోని యువత విద్యార్థులు క్రికెట్ క్రీడాభిమానులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నేరుగా మైదానానికి వచ్చి ఐపిఎల్ మ్యాచ్ని తిలకించి విజయవంతం చేయాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కోరారు

## మహానాడు.. ఏడాది పాలనలో వైఫల్యాలను కప్పిపుచ్చే ప్రయత్నం

-మొదటిపేజీ తరువాయి

కార్యక్రమాలు చేసుకోవడం సహజం. అధికారంలో ఉన్న పార్టీ తాను చేసిన పనులను చెప్పుకుంటుంది. కానీ టీడీపీ మాత్రం అధికారంలో ఉండి, ఏడాది కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేక, వైయస్ఆర్‌సీపీని ఆడిపోసుకుని ఆత్మస్తుతి%-%పరనిందకే పరిమితమయ్యారు. స్థాయిలేని వ్యక్తులతో సభ్యత లేకుండా మాట్లాడిన భాషను మొత్తం రాష్ట్ర ప్రజానీకం అంతా చూశారు. మహనాడు సాక్షిగా ప్రజలకు హామీ ఇచ్చిన పథకాలను ఎప్పుడు, ఏ తేదీల్లో అమలు చేస్తామో ఎందుకు చెప్పలేక పోయారు? వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మేం ఏం చేశామో ఇప్పటికీ గట్టిగా చెప్పగలం. ఏడాది కూటమి పాలనలో ప్రజలకు జరిగిన మోసాన్ని ఎత్తి చూపుతూ జూన్ 4వ తేదీన రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ప్రజలను కలుపుకుని ఆరోజు నిరసనలు, ర్యాలీలు నిర్వహించి, అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నాం అని బొత్స సత్యనారాయణ వెల్లడించారు.

## జగన్ ప్రభుత్వంలో రేషన్ సరుకుల అక్రమాలపై విచారణ చేశాం

-మొదటిపేజీ తరువాయి

ఆ వాహనం ఎప్పుడు వస్తుందో తెలియక రోజువారీ పనులు మానుకొని, చిరుద్యోగాలకి సెలవు పెట్టుకోవాల్సి వచ్చేదని వెల్లడించారు. మిగిలిన రేషన్ బియ్యం, సరుకులను అక్రమంగా తరలిస్తున్న విషయంపై సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో విచారణ జరిపిందని వివరించారు. వేలాది టన్నుల అక్రమ బియ్యాన్ని తమ ప్రభుత్వం కాకినాడ, విశాఖపట్నం పోర్టుల్లో పట్టుకుందని గుర్తుచేశారు పవన్ కల్యాణ్.

రేషన్ సరఫరాలో అక్రమాలను అరికట్టేందుకు, ప్రతీ పేద కుటుంబానికి రేషన్ సరుకులు అందించేందుకు ఇకపై ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు.. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4గంటల నుంచి 8 గంటల వరకు రేషన్ డీలర్ల దుకాణాల వద్ద అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా రద్దీని తగ్గించడమే కాకుండా, ప్రతీ ఒక్క కుటుంబానికి అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అలాగే దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ సరుకులు అందించే సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పించిందని వెల్లడించారు. ఈ సదుపాయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జనరంజకంగా అమలవుతుందని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

## టెన్త్ పరీక్షల నిర్వహణలో తండ్రీ, కొడుకు ఫెయిల్



-మొదటిపేజీ తరువాయి

మీ అవివేక, అనాలోచిత, పరిణితిలేని నిర్ణయాలతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు కష్టాలే ఎదురవుతున్నాయి. 10వ తరగతి పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని కూడా సరిగ్గా నిర్వహించలేని దుస్థితిలో ఉన్న మీరు, మిగతా వ్యవస్థలను ఇంకా ఎంత ఘోరంగా నడుపుతున్నారో అర్థం అవుతోంది. 6.14 లక్షల మంది రాత్రీపగలూ కష్టపడి చదివి పరీక్షలు రాస్తే, జవాబు పత్రాలను సరిగ్గా దిద్ది, పారదర్శకంగా ఫలితాలు వెల్లడించాల్సిన మీరు, ఘోరంగా విఫలమై, విద్యార్థులను, వారి తల్లిదండ్రులను క్షోభకు గురిచేశారు. ఇప్పుడు ప్రతి స్టూడెంట్‌కూడా తన మార్కుల జాబితాపై అనుమానాలు వ్యక్తంచేసే పరిస్థితిని తీసుకు వచ్చారు. మీరు చేసిన తప్పులు కారణంగా ట్రిపుల్ ఐటీ, గురుకుల జూనియర్ కాలేజీలు సహా ఇతరత్రా అడ్మిషన్లలో విద్యార్థులు అన్యాయమైపోయిన ఘటనలు రాష్ట్రవ్యాప్తంగా ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. చంద్రబాబుగారూ దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు? అసలు పరీక్షల నిర్వహణ సమయంలోనే మీ బేలతనం బయటపడింది. ప్రశ్నపత్రాలు లీకేజీ అయ్యాయి. అయినాసరే తప్పులను సరిదిద్దుకోకపోవడం మీ అసమర్థతకు నిదర్శనం కాదా? మన రాష్ట్రంలో చదివే ప్రతి విద్యార్థి ప్రపంచస్థాయిలో పోటీని ఎదుర్కొనేలా తీసుకొచ్చిన అనేక సంస్కరణలను వచ్చీరాగానే దెబ్బతీశారు. స్కూళ్లలో నాడు%-%నేడు, గోరుముద్ద, ఇంగ్లీషు మీడియం, సీబీఎస్ఈ నుంచి ఐబీ వరకూ ప్రయాణం, 3వ తరగతి నుంచే టోఫెల్ క్లాసులు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబులు, 3వ తరగతి నుంచే సబ్జెక్టుల వారీగా బోధన ఇలా ప్రతి మంచి కార్యక్రమాన్ని కక్షగట్టి నీరుగార్చారు. తల్లులను ప్రోత్సహిస్తూ ఇచ్చే అమ్మ ఒడిని రద్దుచేశారు. ఇప్పుడు పరీక్షలు నిర్వహణ, ఫలితాల వెల్లడిలోనూ విఫలమవుతున్నారు. చంద్రబాబుగారూం మీరు చేసిన తప్పుల వల్ల విద్యార్థులు బలైపోవడానికి వీల్లేదు. ఎలాంటి ఫీజు లేకుండా కోరిన ప్రతి విద్యార్థి జవాబు పత్రాలను రీవాల్యుయేషన్ చేయండి. తుది ఫలితాలు వచ్చేంతవరకూ టెన్త్ మార్క్స్ ప్రాతిపదికగా చేస్తున్న అడ్మిషన్లను కొన్నిరోజులపాటు నిలిపివేయండి. తప్పులకు బాధ్యులైన విద్యాశాఖ మంత్రి లోకేష్‌తో మొదలు అందరిపైనా చర్యలు తీసుకోవాలని వైయస్ జగన్ డిమాండ్ చేశారు.

# చంద్రన్న ప్రభుత్వం మాట మీద నిలబడే ప్రభుత్వం





**పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**పండుగల గ్రామ గ్రామాన కార్యక్రమం**

**అనంతపురం రూరల్ ప్రాంతంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**

**అంకుశం న్యూస్ అనంతపురం మే 31:** రాప్తాడు నియోజకవర్గంలో పింఛన్ల పంపిణీ పండుగ వైభవంగా నియోజకవర్గాల్లో అన్ని గ్రామాల్లోజరిగింది రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అనంతపురం రూరల్ మండలంలో పాల్గొని పెన్షన్లు పంపిణీ చేశారు. క్యాలండర్ లో డేట్ మారక ముందే ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం ఇది అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ మండల కక్కలపల్లి కాలనీ పంచాయతీ పరిధిలోని పిల్లిగుండ్ల కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కాలనీకి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక టీడీపీ నాయకులు, కాలనీ వాసులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. అలాగే లబ్ధిదారులతో మాట్లాడి పింఛన్లు నెల నెల అందుతున్నాయా.. సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి ఇస్తున్నారా లేదా అన్నది ఆరా తీశారు. అలాగే ప్రభుత్వ పనితీరు గురించి కూడా తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ పింఛన్ల పంపిణీ పై ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయన్నారు. క్యాలండర్ లో 31వ తేది మారక ముందే ఇంటి వద్దకు పింఛన్లు అందిస్తుండటంపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఒకేసారి వెయ్యి రూపాయలు పింఛన్ పెంచామన్నారు. నిన్నటి వరకు హామీలు అమలు చేయడం లేదని విమర్శలు చేస్తున్న వారికి బుద్ధి చెప్పే విధంగా జూన్ నెలలోనే అమ్మకు వందనం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలవుతాయన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా 15వేలు చొప్పున అందజేస్తారన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ కింద రైతులకు పెట్టుబడి సాయం అందిస్తామన్నారు. ఆగష్టు 15 నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. ఇది మాట మీద నిలబడే ప్రభుత్వం అని.. ఓ వైపు అభివృద్ధి, ఇంకో వైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత చెప్పారు...



**పెట్రోల్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే**

అనంతపురం - కళ్యాణదుర్గం రోడ్డు, చిన్నంపల్లి బస్ స్టాప్ సమీపంలో నూతనంగా నిర్మించిన బోధపాటి పెట్రోల్ స్టేషన్ ను ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. స్థానిక టీడీపీ సీనియర్ నాయకుడు కొండయ్య ఈ పెట్రోల్ స్టేషన్ ను ఏర్పాటు చేశారు. అనంతపురం-కళ్యాణదుర్గం మార్గంలో ఏర్పాటు చేసిన ఈ పెట్రోల్ స్టేషన్ వాహనదారులకు సౌకర్యవంతంగా ఉందన్నారు. వినియోగదారులకు నాణ్యత, కచ్చితత్వంతో పెట్రోల్, డీజిల్ అందేలా చూడాలని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# సేవ్ ఆర్డిటి పాదయాత్రలో అందరూ పాల్గొనండి

**తలారి రంగయ్య పాదయాత్ర విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు**

**అంకుశం న్యూస్ విజయవాడ మే 31:** అనంతపురం జిల్లాలో గత 55 సంవత్సరాలుగా దళిత బడుగు బలహీన వర్గాల విద్యా వైద్య క్రీడారంగం సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న రూరల్ డెవలప్మెంట్ ఆర్డిటి సంస్థకు అందరూ అండగా ఉండాలని సేవ్ ఆర్డిటి పేరుతో జరుగుతున్న పాదయాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ ఎంపీ తలారి రంగయ్య పిలుపునిచ్చారు. మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం YSRCP సమన్వయకర్త తలారి రంగయ్య జూన్ 04వ తేదీ నుంచి ప్రారంభించబోతున్న 'ఆర్ డి టీ పరిరక్షణ' పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో YSRCP నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు .RDT స్వచ్ఛంద సంస్థకు FCRA రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేస్తూ.. బెళుగుప్ప మండలం గొంచితాండ నుంచి కళ్యాణదుర్గం వరకు 62 గ్రామాల మీదుగా, 209 కిలోమీటర్లు మేర తలారి రంగయ్య పాదయాత్ర చేపడుతున్నారని YSRCP నాయకులు తెలిపారు. పాదయాత్ర సజావుగా సాగాలని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సుల కోసం ప్రత్యేక పూజలు నిర్వహించామని YSRCP నాయకులు తెలిపారు. తలారి రంగయ్య చేపట్టబోయే ఈ పాదయాత్రతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగి ఆర్ డి టి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యూవల్ చేసి అనంతపురం జిల్లా పేద ప్రజలను




కాపాడాలని ఆ దేవుని ప్రార్థించినట్లు YSRCP నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి గోపురం శ్రీనివాసులు జిల్లా కోఆర్డినేటర్ ఎర్రపల్లి కృష్ణమూర్తి కౌన్సిలర్లు తిరుమల వెంకటేశులు, శ్రీకాంత్ రెడ్డి, ,



ముదిగల్లు నరేంద్ర రెడ్డి వాణిజ్య విభాగం జిల్లా కార్యదర్శి రామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి పాండు, కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి బేరీల రాజు, నియోజకవర్గ మహిళా విభాగం కన్వీనర్ నాగలక్ష్మి, నియోజకవర్గ మున్సిపల్ విభాగం కన్వీనర్ దొడగట్ట మురళి , మార్కెట్ పరమేశ్వరప్ప, కిరీటి యాదవ్, ప్రకాష్ జానీ, ఆనంద, దేవా, కాంతమ్మ, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## 650-2, సర్వే నెంబర్ లో

# 76 దొంగ పట్టాలను రద్దు చేస్తాం.

**- డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు.**

**- ముగిసిన రిలే దీక్షలు .. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 31:** పట్టణంలో 11 రోజులుగా సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు తుదకు దీక్ష విరమణ గావించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర ఏఐటియుసి, కార్మిక సంఘం, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే దీక్షలు 11,వ రోజు నిర్వహించడం జరిగింది అని తెలిపార ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులు ఎవరైతే వున్నారో వారికీ చాలా అన్యాయం జరిగింది అని తెలిపారు. అర్హులైన కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 11,రోజులుగా ఎమ్మార్వో ఆఫీస్ దగ్గర రిలే దీక్షలు చేస్తున్నామని, గత మూడు నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగింది అని తెలిపారు. ర్యాలీలు, ధర్నాలు అనేక ఉద్యమాలు చేసిన ఫలిత మే ఈరోజు రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని, 650-2 సర్వే నెంబర్ లో అనర్హులైన వారి పట్టాలను రద్దుచేసి ఎవరైతే నిజమైన కార్మికులు ఉన్నారో వారికి వెంటనే పట్టాలు మంజూరు చేస్తామని డిప్యూటీ తాసిల్దార్ సురేష్ తెలుపుతూ రిలే దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కార్మిక సంఘం నాయకులు ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ ,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు,



గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, ఆదినారాయణ, తాజుద్దీన్,రామకృష్ణ, రామసుబ్బయ్య, మసూద్, సురేంద్ర, నాగేంద్ర, చిన్న,జనార్ధన్, వేణుగోపాల్ ,షెక్షావలి, గౌస్ లాజం, ఓబులేసు,మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్. టి. ఆర్ భరోసా పెన్షన్ లను పంపిణీ చేసిన టీచర్స్ కాలనీ సచివాలయం

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 31:** రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేద ప్రజలకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం నిలిచిందని ధర్మవరం టీచర్స్ కాలనీ సచివాలయం సిబ్బంది జి. ప్రేమ సాగర్ రెడ్డి, జి. అనిత, ఎమ్. మణి దీప తదితరులు పేర్కొన్నారు.తమ సచివాలయం పరిధిలో పెన్షన్ పంపిణీ లో పలువురు పెన్షన్ దారులు ఒకరోజు ముందే పెన్షన్ లను ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



## ధర్మవరం లో జాబ్ మేళాకు స్పందన.. ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి.

**అంకుశం న్యూస్ ధర్మవరం మే 31:** పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాల/పీజీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు స్పందన రావడం జరిగిందని ప్రిన్సిపాల్ ముసలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళాలో రెండు కంపెనీలు, కేఎల్ గ్రూప్స్ అమెజాన్ వేర్ హౌస్ మేనేజ్మెంట్ తరఫున రఘునాథరెడ్డి, ఆర్డిజి టెక్నికల్ సపోర్ట్ తరఫున ఇర్షాద్ అహ్మద్ ఇంటర్వ్యూలను నిర్వహించారు అని తెలిపారు. జాబ్ మేళాకు మొత్తం 78 మంది విద్యార్థులు హాజరుకాగా అందులో కే ఎల్ గ్రూప్కు 11 మంది ఆల్ డిజి టెక్నికల్ సపోర్ట్ కు 6 మంది విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఎంపికైన విద్యార్థులందరినీ శ్రీ బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ కళాశాల ప్రిన్సిపాల్ తదితర అధ్యాపకులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.





## నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్





**అంకుశం న్యూస్ నంద్యాల మే 31:** నంద్యాల జిల్లా నంద్యాల నగరంలోనినంద్యాల టౌన్ 10 వ వార్డు నశం వీధిలో బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు ఆధ్వర్యంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అందజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేపు జూన్ 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే అంటే ఈరోజు 31 మే 2025 వ తేదీన నంద్యాల నశం వీధిలో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల ఇంచార్జి కమిషనర్ వెంకట దాస్ , టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ , నంద్యాల టిడిపి పట్టణ అధ్యక్షులు మునియార్ ఖలీల్ , 19 వ వార్డు టిడిపి ఇంచార్జి షేక్ మున్నా , 15 వార్డ్ టీడీపీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు , మాజీ కౌన్సిలర్లు అజ్మీర్ , మిద్దె హుస్సేన్ , 10 వార్డ్ టీడీపీ నాయకులు ఫయాజ్ , ఆసిఫ్ , సమీయుల్లా , హుస్సేన్ వాలి , మాభాష , జాకీర్ మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు

## దేశంలో కోవిడ్ కలకలం

**ఢిల్లీ:** దేశంలో మళ్లీ కోవిడ్ కలకలం సృష్టిస్తోంది. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతోంది. 3,395కు యాక్టివ్ కేసులు చేరాయి. గత 24 గంటల్లో కోవిడ్‌తో నలుగురు మృతి చెందారు. యూపీ, ఢిల్లీ, కర్ణాటక కేరళలో ఒక్కొక్కరు మృతి చెందారు. కోవిడ్ నుంచి కోలుకుని 1435 మంది ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయ్యారు. 8 రాష్ట్రాలలో కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతోంది. ఢిల్లీలో 375, గుజరాత్‌లో 265, కర్ణాటకలో 254, కేరళలో 1336, మహారాష్ట్రలో 467, తమిళనాడులో 185, వెస్ట్ బెంగాల్‌లో 205, ఉత్తరప్రదేశ్‌లో 117 కోవిడ్ కేసులు నమోదయ్యాయి. రద్దీ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు మాస్కులు ధరించాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో కరోనా కలకలం రేపింది. పాల్వంచ కేటీపీఎస్ కర్మాగారంలో విధులు నిర్వహించే వెంకట్ అనే వ్యక్తి కరోనా వచ్చినట్లు కేటీపీఎస్ హాస్పిటల్ వైద్యులు నిర్ధారించారు. కాగా, ఏపీలో కోవిడ్ కేసులు పెరుగుతున్నా కానీ.. ప్రజలను అప్రమత్తం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనే విమర్శలు వస్తున్నాయి. ఏలూరు జిల్లాలో కరోనా పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. కలెక్టరేట్‌లోని ముగ్గురు ఉద్యోగులకు వైరస్ సోకింది. జలుబు, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న ముగ్గురికి కోవిడ్ పరీక్షలు నిర్వహించగా పాజిటిట్‌గా నిర్ధారణ అయినట్లు సమాచారం. అయితే.. ఈ విషయాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు.. వైద్యుల సూచన మేరకు ఆ ముగ్గురు ఉద్యోగుల్ని ఐసోలేషన్‌కి పంపించారు.

# జూన్ 4న వెన్నుపోటు దినంగా పాటిద్దాం-ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 31:** ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు దూరమైందని, సామాన్యులు ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని మండపేట నియోజకవర్గ కోఆర్డినేటర్, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తెలిపారు. శుక్రవారం అంగరలోని వైఎస్సార్‌సీపీ మండల కార్యాలయంలో గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. జూన్ 4న కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ 'వెన్నుపోటు దినం'గా పాటించాలని పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపును అమలు చేసేందుకు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు, సర్పంచ్‌లు వాసా కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు అడ్డాల శ్రీనివాస్, మేడిశెట్టి దుర్గారావు, నాయకులు గూటం సత్యనారాయణ, తిరునాతి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోట త్రిమూర్తులు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు సమయానికి ముందస్తుగా పెట్టుబడి సాయం, పంట నష్టపరిహారం అందించామన్నారు. కూటమి ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్నికల్లో సాంకేతికంగా ఓడినప్పటికీ, వైఎస్సార్‌సీపీ ప్రజల గుండెల్లో నిలిచిందని, ప్రతి ఇంటికీ లబ్ధి చేకూర్చిన ధైర్యం తమకు ఉందన్నారు. కూటమి నాయకులకు ప్రజల ముందు తాము చేసిన మేలు చెప్పుకునే ధైర్యం లేదన్నారు. వైఎస్సార్‌సీపీ హయాంలో మద్యం వినియోగాన్ని తగ్గించేందుకు కఠిన చర్యలు తీసుకున్నామని, మద్యం షాపులను తగ్గించి గ్రామాల చివరలో మాత్రమే నిర్వహించామన్నారు. కానీ, కూటమి పాలనలో బడులు, గుడులు, మహిళా సమూహాల సమీపంలోనూ మద్యం షాపులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో హామీలతో ప్రజలను మభ్యపెట్టి, అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరించారని, రెండు పంటలకు సాయం, విద్యార్థుల తల్లిదండ్రులకు 'తల్లికి వందనం' సాయం అందలేదన్నారు. సీఎం చంద్రబాబు అప్పులు తెచ్చినప్పటికీ, ఆ డబ్బు ప్రజలకు చేరలేదని, వైఎస్ జగన్ హయాంలో అప్పులు నేరుగా ప్రజలకు లబ్ధి చేకూర్చాయని తెలిపారు. ఏడాదిలోనే కూటమి పాలనా వైఫల్యం ప్రజలకు అర్థమైందని, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ప్రజలకు భరోసాగా నిలవాలని, ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరించాలని పిలుపునిచ్చారు. జూన్ 4న 'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిరిపురపు శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు పలివెల మధు, యర్రంశెట్టి నాగేశ్వరరావు, సర్పంచ్ కుక్కల వీరన్న, నాయకులు తిరునాతి వెంకటేశ్వరరావు, పెద్దింశెట్టి రామస్వామి, అశిరమూర్తి, కవల శ్రీను, పాలింగి కిశోర్, పాలింగి శ్రీనివాస్, కట్టా మురళి, అంగాని నూకరాజు, పోలిశెట్టి గణేష్, కొండేటి వెంకటేశ్వరరావు, సలాది వీరబాబు, వాసంశెట్టి విష్ణు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఒక రోజు ముందే పెన్షన్ల పండుగ..





పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సవిత .

**అంకుశం న్యూస్ పెనుగొండ మే 31:**రాష్ట్రంలో ఒక రోజు ముందే పెన్షన్ల పండుగ నెలకొందని మంత్రి సవితమ్మ తెలిపారు. రొద్దం మండలం నారానాగేపల్లి గ్రామంలో పెన్షన్ల ,పంపిణీ,దీపం 2 పథకం కింద ఉచిత సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ పాల్గొన్నారు.లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు అందజేస్తూ, వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, విడతలవారీగా కాకుండా ఒకేసారి పెన్షన్లను వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4 వేలకు, దివ్యాంగులకు రూ.6 వేలకు పెంచారన్నారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రూ.3 వేలకు పెన్షన్లు పెంచుతానని చెప్పి... అయిదేళ్ల పాటు విడతలవారీగా రూ.250లు చొప్పున పెంచుకుంటూ వెళ్లారన్నారు. సామాజిక పెన్షన్లు ఇచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు నేడు నెలకు రూ.4 వేల చొప్పున పెన్షన్లు చెల్లిస్తున్నారన్నారు. అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి పేదల కడుపునింపుతున్నారన్నారు. అక్కా చెల్లెమ్మలకు మేలు కలిగేలా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు గారు అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని గత ఐదేళ్లలో అభివృద్ధి శూన్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. ఒకపక్క సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులు కూడా శ్రీకారం చుట్టామని మంత్రి తెలిపారు.9 నెలల్లో రొద్దం మండలంలో 11 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీలు ,బ్రిడ్జి ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని అదేవిధంగా ఎం జె బి స్కూల్ నిర్మాణం కోసం 17.5 కోట్ల రూపాయల నిధులతో పనులు ప్రారంభించామని తెలిపారు . 50 లక్షల రూపాయల నిధులతో ప్రభుత్వ వైద్యశాలలో ఒక నూతన బిల్డింగ్ ప్రారంభించామని, అదేవిధంగా రైతులకు విద్యుత్ అందించాలని ఉద్దేశంతో 3 కోట్ల 50 లక్షల రూపాయలతో దొడగట్టలో సబ్ స్టేషన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయని తెలిపారు . త్వరలో గౌరాజు పల్లి వద్ద సబ్ స్టేషన్ నిర్మాణానికి భూమిపూజ చేస్తామన్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా 44 గోకులం షెడ్ల నిర్మాణ%శీ% పూర్తి చేశామని తెలిపారు, ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టామని, అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసి పేదవాడి కడుపు నింపుతున్నామని మంత్రి సవితమ్మ తెలిపారు. స్కూలు ప్రారంభం కాగానే తల్లికి వందనం కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 15,000 రూపాయలు అందజేస్తామని ,రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేయబోతున్నామని , మహిళలకు ఆగస్ట్ 15 వ తేదీ నుండి ఉచిత బస్సు కూడా అమలుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ఏం భయంలేవు.. మళ్లీ అధికారం మనదే..

చెన్నై: 'మదురైలో డీఎంకే సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిద్దాం... 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి తీరుదాం' అంటూ డీఎంకే కార్యకర్తలకు పార్టీ అధ్యక్షుడు స్టాలిన్ బహిరంగ లేఖ రాశారు. తన సారథ్యంలోని ద్రావిడ మోడల్ ప్రభుత్వ పనితీరుపై ఏదో ఒక విమర్శ చేయాలన్న ధోరణితోనే విపక్షాల వ్యవహారశైలి ఉంది. వచ్చే ఎన్నికల్లో బలమైన డీఎంకే కూటమిని ఎదుర్కోలేక అనేక పార్టీలను కలుపుకుని కూటమిగా ఏర్పడటం లేదా రహస్యంగా సమావేశమై మంతనాలు జరుపుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇందులోభాగంగా మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించాలని భావించి, స్థలాన్ని కూడా రాష్ట్ర మంత్రులు కేఎన్ నెహ్రూ, ఏవీ వేలు, తంగం తెన్నరసు పరిశీలించారని, జూన్ ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు మదురైలో పార్టీ సర్వసభ్య సమావేశం జరుగుతుందని స్టాలిన్ తెలిపారు.. ఈ సమావేశం విజయవంతమయ్యేలా సర్వసభ్యులతో పాటు పార్టీ నేతల సహాయ సహకారాలందించాలి. 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు స్టాలిన్ పిలుపునిచ్చారు.

## లాలూకు చుక్కెదురు

**న్యూఢిల్లీ:** ఆర్జేడీ అధినేత, మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఢిల్లీ హైకోర్టులో చుక్కెదురైంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కామ్ కేసులో ట్రయల్ కోర్టు విచారణ నిలుపుదల కోరుతూ ఆయన వేసిన పిటిషన్‌ను కోర్టు తిరస్కరిం చింది. ఇప్పటికే ఈ అంశం ప్రత్యేక న్యాయమూర్తి ముందు వాదనలకు సిద్ధంగా ఉందని, ఈ తరుణంలో స్టే కుదరదని స్పష్టం చేసింది. 2004 నుంచి 2009 వరకు కేంద్రంలో యూపీఏ హయాంలో లాలూ రైల్వే మంత్రిగా పని చేశారు. 2008-09 మధ్య రైల్వే ఉద్యోగాలకు నియామక ప్రక్రియ జరగ్గా.. అందులో కొన్ని అవకతవకలు చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి.

# యోగాంధ్రను విజయవంతం చేయండి..






ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**అంకుశం న్యూస్ కళ్యాణదుర్గం మే 31:** ఈ నెల 21న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖలో ప్రధాని నరేంద్ర మోడీ సమక్షంలో రికార్డు స్థాయిలో యోగాలో పాల్గొననున్నారని అదే స్ఫూర్తితో కళ్యాణదుర్గం పట్టణంలో 40 వేల మందితో యోగా దినోత్సవాన్ని నిర్వహిద్దామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మున్సిపాలిటీలోని ఆర్పీ, వీపీలకు పిలుపునిచ్చారు.. నేడు ఎమ్మెల్యే కార్యాలయం ప్రజావేదికలో మున్సిపల్ కమీషనర్, డ్వాక్రా సంఘాల సిబ్బంది, మున్సిపాలిటీలోని ఆర్పీ, వీపీలతో ఎమ్మెల్యే అమిలినేని సమీక్ష సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విస్తృత స్థాయిలో ప్రతి వార్డులో తిరిగి వారికి తెలియజేయాలని, అలాగే ఎలాంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలన్నారు. నేటి నుంచి యోగాంధ్రా కార్యక్రమానికి సంబంధించి వార్డుల్లో తిరిగి ఆన్లైన్ చేయించి అధిక సంఖ్యలో యువత, విద్యార్థులు, ప్రజలు పాల్గొనేలా అవగాహన కల్పించాలని, మున్సిపల్ సిబ్బంది కూడా ప్రతి పాఠశాలను సందర్శించి వారికి అవగాహన కల్పించి యోగాంధ్రాలో భాగస్వామ్యులను చేయాలని సూచించారు..

## ప్రజా సమస్యలు వెంటనే తీర్చడానికే పరిష్కార వేదిక -ఎమ్మెల్యే వేగుళ్ల






**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 31:** ప్రజా సమస్యలు తీర్చడానికే రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు తెలిపారు. తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండపేట పట్టణంలో గొల్లపుంత కాలనీలో ఉన్న టిడ్కో గృహాలకు విద్యుత్ సరిగ్గా రావడంలేదని మహిళలు వచ్చి ఫిర్యాదు చేయగా విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఎమ్మెల్యే వేగుళ్ళ ఆదేశించారు. అంగర ముస్లిం లకు స్మశాన వాటికలో విశ్రాంతి భవనం నిర్మాణనికి అర్జీ వచ్చిందన్నారు. వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన టిడిపి ముస్లిం శ్రేణులు షంషూర్, హాజీ గౌస్




**కనిగిరి మే 31 అంకుశం న్యూస్ :** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పామూరు టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్ బూత్ ఇంచార్జ్ సలాం ఖాజా మొహిద్దిన్, సచివాలయం ఉద్యోగస్తులు కళ్యాణి మేడం సారధ్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షంషూర్ మాట్లాడుతూ ఒకటో తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు అందిస్తున్నామని పేదల పట్ల టిడిపి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కోట్లాది రూపాయలతో సామాజిక పెన్షన్ల పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, కిడ్నీ ఇతర వ్యాధిగ్రస్తులకు 10,000, మంచానికే పరిమితమైన వారికి 15000 అత్యధిక మొత్తంలో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు అందించి ఆ కుటుంబాలకు సీఎం చంద్రబాబు అండగా నిలుస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సలాం ఖాజా మొహిద్దిన్ షేక్ రఫీ, షరీఫ్ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వీరవనిత, పుణ్య శ్లోక అహిల్యాబాయి హెూల్కర్ త్రి శత జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజెపి ప్రముఖులు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మే 31:** రాజమహేంద్రవరం మంజీరా ఫంక్షన్ హల్ లో పుణ్య శ్లోక అహిల్యాబాయి హెూల్కర్ త్రి శత జయంతి వేడుకలలో ఛత్తీస్ ఘడ్ డిప్యూటీ సీఎం అరుణ్ సాహెూ,రాష్ట్ర బిజెపి సంఘటన మంత్రి మధుకర్ జి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్, పిక్కి నాగేంద్ర, బిజెపి నాయకులు, మహిళా మోర్చా నాయకురాలతో కలసి పాల్గొన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా బిజెపి నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు,అనపర్తి నియోజకవర్గం బిజెపి నాయకులు,మహిళా మోర్చా నాయకురాలు పాల్గొన్నారు.

## జాన్ రెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన ప్రైవేట్ పాఠశాల సంఘం.



**అంకుశం న్యూస్ ధర్మవరం మే 31:** పట్టణంలోని శాంతినగర్ లో గల సెయింట్ మేరీస్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్ జాన్ రెడ్డి శనివారం కారు ప్రమాదంలో అనుకోకుండా మృతి చెందారు. ఈ మృతి పట్ల ప్రైవేట్ పాఠశాలల సంఘం గౌరవాధ్యక్షులు చాంద్ బాషా, అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి నరేంద్ర తోపాటు పట్టణ ప్రైవేట్ పాఠశాల కరెస్పాండెంట్లు సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జాన్ రెడ్డి కారు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రైవేట్ పాఠశాల సంఘాన్ని ఏర్పాటు చేయడంలో వారు కీలకపాత్ర పోషించడం జరిగిందన్నారు. అంతేకాకుండా వీరి ఆధ్వర్యంలో ప్రైవేట్ అసోసియేషన్ సంఘం అభివృద్ధి కూడా జరిగిందని తెలిపారు. జాన్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలని ప్రైవేట్ పాఠశాలల వారు ప్రత్యేకంగా ప్రార్థించారు.